



సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
అన్నమయ్య
సోమవారం 18 ఆగస్టు 2025
పేజీలు 8


## ప్రజా నాయకునికి జేజేలు...

# పంతగాని జన్మదిన వేడుకలు అదరహో



- వర్షాన్ని సైతం లెక్క చెయ్యని అభిమానం
- పండగలా వేడుకలు
- నమ్ముకున్న వారికి అండగా ఉంటా
- పార్టీ పటిష్టతకు కృషి చేస్తా
- టిడిపి తమ తల్లితో సమానం
- అభిమానులకు ధన్యవాదములు తెలిపిన పంతగాని నరసింహ ప్రసాద్



**అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్‌న్యూస్ :**
ఆదివారం నాడు ప్రజా నాయకుడు, టీడీపీలోకౌంటర్‌కింగ్,ప్రతి పక్షాలకు తన మాటలు,పాటలతో గట్టి షాక్ ఇచ్చే తెలుగుదేశం పార్టీ రాష్ట్ర సాంస్కృతిక విభాగం అధ్యక్షుడు పంతగాని నరసింహ ప్రసాద్ జన్మదిన వేడుకలు రైల్వే కోడూరు నియోజక వర్గ కేంద్రంలోఅంబరాన్ని అంటాయి. ఆదివారం పంతగాని జన్మదినాన్ని పురస్కరించుకొని నియోజక వర్గం వ్యాప్తంగా అభిమానులు, నాయకులు ఈ వేడుకలకు హాజరయ్యి తమ అభిమాన నేతకు శుభాకాంక్షలు తెలియజేసి సంబరాలు చేశారు. ఈ సందర్భంగా పట్టణంలో ర్యాలీ నిర్వహించి, బాణా సంచ పేల్చి పండుగలా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిరంతరంప్రజా సమస్యలపై పోరాడే నాయకుడు, దళితుల పక్షపాతిగా గుర్తింపు పొందిన నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు నరసింహ ప్రసాద్ జన్మదినం సందర్భంగా రైల్వే కోడూరు



పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం వద్ద అభిమానులు క్రేన్ తో ఏర్పాటు చేసిన భారీ గజమాలను వేసి స్వాగతం పలికారు. అనంతరం అక్కడనుండి ర్యాలీగా బయలుదేరి రైల్వే స్టేషన్ వెళ్లే దారిలో ఉన్న ఆయన పార్టీ కార్యాలయం వద్ద సమావేశమయ్యారు. ఈ సమావేశంలో నాయకులు అభిమానుల మధ్య భారీ కేకును కోసి అందరికీ పంచిపెట్టారు. ఉదయం నుండి ఎడతెరిపి లేకుండా వర్షం కురుస్తూ ఉన్నా కూడా నియోజకవర్గ పరిధిలోనిఅన్నిమండలాలకుసంబంధించిననాయకులు,కార్యకర్తలు అభిమానులుహాజరయ్యారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఖాదీ గ్రామీణ పరిశ్రమలశాఖచైర్మన్ కస్తూరి కోటేశ్వరచౌదరి(కేకే చౌదరి) తోపాటు పలువురునాయకులు హాజరయ్యారు.

**జోరు వానలో తరగని అభిమానం...**

రాష్ట్ర సాంస్కృతిక విభాగం టీడీపీ అధ్యక్షులు పంతగాని నరసింహ ప్రసాద్ జన్మదిన సందర్భంగా

మిగతా 2,5లో

## థాంక్యూ సీఎం సార్...

# థాంక్యూ చమర్తి సార్

- ✦ 30 ఏళ్ల తర్వాత స్థానిక సంస్థల్లో ఓటు హక్కు,
- ✦ అవకాశం కల్పించిన వారికి ధన్యవాదాలు తెలియజేసిన ముంపు వాసులు
- ✦ స్థానిక సంస్థల గుర్తింపు ఇచ్చిన వారికి రుణపడి ఉంటాను

**ఒంటిమిట్ట, మేజర్ న్యూస్ :**
30 ఏళ్లుగా స్థానిక సంస్థల ఎన్నికలలో ఓటు హక్కు వినియోగించుకోవాలని తమకు పెద్ద మనసుతో గుర్తింపునిచ్చి జడ్పిటిసి ఎన్నికల్లో ఓటు హక్కు కల్పించిన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి,రాజంపేట పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజుకు రుణపడి ఉంటామని సోమశిలముంపుగ్రామాలు అయిన కుడుమలూరు, బెస్తపల్లి వాసులు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 30 ఏళ్లుగా తమకు పార్లమెంట్, అసెంబ్లీ ఎన్నికలలో తప్ప స్థానిక ఎన్నికల్లో ఓటు హక్కు లేదని, తాము ఏ పంచాయతీ కిందికి వస్తామో తెలియక స్థానిక ఎన్నికల్లో

మిగతా 2లో



# కుడవలూరు బస్సు సౌకర్యానికి మంత్రి గ్రీన్ సిగ్నల్



**ఒంటిమిట్ట, మేజర్ న్యూస్ :**
ఒంటిమిట్ట మండలంలో మత్స్యకారులకు నిలయమైన ముంపు ప్రాంత గ్రామం కుడవలూరుకుబస్సుసౌకర్యం కల్పించేందుకు మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ఒంటిమిట్ట జడ్పిటిసి ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా కుడవలూరుకు కావలసిన సౌకర్యాలు కల్పిస్తానని మంత్రి హామీ ఇవ్వడం జరిగింది. ఉప ఎన్నికలుపూర్తి అవ్వడం టిడిపి గెలవడంతో రాజంపేట పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు చమర్తిజగన్మోహన్ రాజు సిఫారసుతో గ్రామస్తులు మంత్రిని కలవడం, మంత్రి వెంటనే బస్సు ఏర్పాటు కు గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో కుడవలూరు ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కుడవలూరు గ్రామస్తులు రమణ మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా స్థానిక సంస్థ ఎన్నికల్లో ఓటు హక్కు లేని తమకు ఓటు హక్కు కల్పించి, తమ గ్రామాన్ని ఎన్నడూ పట్టించుకోని పరిస్థితుల్లో తెలుగు దేశం నాయకులు తమకు ఇచ్చిన హామీ మేరకు పనులు చేపట్టేందుకు

మిగతా 2లో



# ప్రజా నాయకునికి జేజేలు...పంతగాని జన్మదిన వేడుకలు అదరహో

జోరు వానలోనూ తరగని అభిమానంతో అభిమానులు ర్యాలీ నిర్వహించడం చూసి పలువురు ఔరా ఇదేమి అభిమానం అని కొనియాడారు. ఉదయం నుండి రైల్వేకోడూరులో ఎడతెరపి లేని వర్షాన్ని కూడా లెక్కచేయకుండా అభిమానులు పంతగానికి స్వాగతం పలికి ర్యాలీ నిర్వహించడం ఘనంగా పుట్టినరోజు వేడుకలు నిర్వహించడం చేసి జోరు వానలోనూ తరగని అభిమానం పంతగాని సొంతమని పలువురు వ్యాఖ్యానించారు.

**కార్యకర్తలు అభిమానులకు రుణపడి ఉంటా : రాష్ట్ర సాంస్కృతిక విభాగం టిడిపి అధ్యక్షులు పంతగాని నరసింహ ప్రసాద్**

తనకుఎల్లప్పుడూఅండగా ఉంటున్న కార్యకర్తలకు, అభిమానులకు రుణపడి ఉంటానని పంతగాని నరసింహ ప్రసాద్ తెలియజేశారు. జోరు వర్షాన్ని కూడా లెక్కచేయకుండా తన పుట్టినరోజు సందర్భంగాతనకోసంవచ్చి ఉండి తనకు శుభాకాంక్షలు తెలియజేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేస్తున్నానని, తెలుగుదేశం పార్టీ తనకు తల్లి లాంటిదని, తన తల్లిని కాపాడుకునేందుకు ఎంత దూరమైనా వెళ్తానని, పదవులు అనేవి కేవలం అలంకారమేనని, పదవులు ఉన్నా లేకున్నా అధికారంలో ఉన్న ప్రతిపక్షంలో ఉన్న తాను ఎప్పటికీ తన అభిమానులకు, కార్యకర్తలకు, తెలుగుదేశం పార్టీకి రుణపడి ఉంటారని, వారి ఉన్నతికి నిరంతరం కృషి చేస్తామని ఆయన తెలియజేశారు. తనకు తెలిసిన రాజకీయం తనను నమ్ముకున్న, పార్టీని నమ్ముకున్న నిజమైన కార్యకర్తలను కాపాడుకోవడమేనని, అందుకే ఈ పుట్టినరోజు సందర్భంగా రైల్వే కోడూరు అభివృద్ధికి, ఇక్కడి ప్రజలకు, తెలుగుదేశం పార్టీకి కష్టపడ్డ కార్యకర్తలకు చేసేలా తన ప్రతి అడుగు ఉంటుందని ఆయన తెలియజేశారు.






# రాజంపేటలో రాజుగారి జోరు

**రాజు భరోసాతో కదనోత్సాహంతో కార్యకర్తలు - ఊహకందని వ్యూహ ప్రతి వ్యూహాలతో ప్రత్యర్థి బేజారు - రాజు అండగా రాష్ట్ర మంత్రులు**

**రాజంపేట, మేజర్‌న్యూస్ :** అన్నమయ్య జిల్లా, రాజంపేట నియోజకవర్గం, ఒంటిమిట్ట మండలం జడ్పిటిసి ఎన్నికల్లో జగన్మోహన్ రాజు రాజకీయ చతురతతో ప్రత్యర్థి ఊహించని వ్యూహ ప్రతి వ్యూహాలతో వైసీపీ పార్టీ అడ్రస్ గల్లంతు చేశారు. 30 సంవత్సరాల తర్వాత జడ్పిటిసి ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ ఘన విజయంతో జగన్మోహన్ రాజు సారథ్యంలో చరిత్ర తిరగ రాసింది. నోటిఫికేషన్ వదిలినప్పటి నుంచి అభ్యర్థి ఎన్నిక మరియు క్షేత్రస్థాయిలో ఇంటింటి ప్రచారం కొరకు లోకల్ క్యాడర్ తో పాటు ఆరు మండలాల అధ్యక్షులతో సమన్వయ కమిటీ ఏర్పాటు చేసి ముమ్మరంగా ఇంటింటి ప్రచారం చేయడంతో పాటు ఆర్థిక సామాజిక సమీకరణాలు ముందుగానే బేరీజు వేసుకొని కీలకమైన బూతు స్థాయిలో ఏజెంట్లకు ఏమి జరిగినా తాను ఉన్నానంటూ భరోసానిచ్చి ఎలక్షన్లో ప్రత్యర్థుల బెదిరింపులను అక్కడికక్కడే ఎదిరించేటట్లు, సమస్య ఉందంటే ఆ బూతులో రెక్కలు కట్టుకునే వాలిపోతూ, ఏజెంట్లు పై మరియు కార్యకర్తలపై ఈగ వాలనియకుండా రక్షించుకుంటూ ఎలక్షన్ జరిపిన తీరు అమోఘం అంటూ ఒంటిమిట్ట ప్రజలు చర్చించుకుంటున్నారు. జగన్ రాజు



పండగ రాష్ట్ర మంత్రులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, అన్నమయ్య జిల్లా ఇన్చార్జి మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి, రాష్ట్రవ్యాప్త నాయకులందరూ అండగా నిలవడంతో ఒంటిమిట్టలో వైసీపీకి కనీవినీ ఎరగని షాక్ ను రుచి చూపించారు. ఈ విజయంతో రాజంపేటలో బలమైన నాయకుడిగా తనకు ప్రత్యామ్నాయం లేదంటూ తన స్థానాన్ని చెప్పకనే అందరికీ చెప్పినట్లు అయింది. ఈ ఉపఎన్నిక విజయంతో రాష్ట్రం మొత్తం తన వైపు చూసేలా జగన్మోహన్ రాజు చేసారు అనడంలో ఆశ్చర్యం లేదు. రాజంపేట నియోజకవర్గంలో పార్టీ పరంగా, ప్రభుత్వపరంగా, ఎన్నికల పరంగా చూసిన అన్ని విషయాలలోనూ జగన్ రాజు పార్టీ ఆదేశాలను తూచా తప్పకుండా పాటిస్తూ ఆర్థికంగా, సామాజికంగా పార్టీకి అండగా ఉండడంతో రోజురోజుకీ రాజంపేటలో సమీకరణాలు జగన్ రాజు కు అనుకూలంగా మారాయి. ప్రస్తుతం ఒంటిమిట్ట జడ్పిటిసి గెలవడం, ఇతర మండలాలలో కూడా టిడిపి బలోపేతానికి పక్కా ప్రణాళికలతో ముందుకు వెళుతుండడం, పార్టీ అధిష్టానం అండగా ఉండటంతో పాటు జిల్లాలో బలమైన నాయకులైన మంత్రులు కూడా రాజుకు అండగా ఉండడం, కార్యకర్తలకు నిరంతరం అందుబాటులో ఉండడంతో రాజుకు రాజ బాట రాజంపేటలోమొదలైందనిపలువురు చర్చించుకుంటున్నారు. మొత్తానికి అందరివాడిగా అనిపించుకుంటూపార్టీలోకూడాఅందరి రాజుగా అనిపించుకుంటూ రాజంపేట ముద్ర వేస్తున్న జగన్మోహన్ రాజుకు భవిష్యత్తులో పార్టీలో కీలక పదవులు లభించనున్నయి అని చర్చించుకుంటున్నారు.

# పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక

**బికొత్తకోట ,మేజర్‌న్యూస్ :** బి.కొత్తకోట పట్టణంలోని సాయి శ్రీ ఎడ్యుకేషనల్ సెంటర్ 1993– 1994 విద్యా సంవత్సరంలో పదో తరగతి చదివిన విద్యార్థులు కుటుంబ సమేతంగా ప్రముఖ పర్యాటక కేంద్రం హార్సిలీ హిల్స్‌లో సందడిచేశారు.బి.కొత్తకోట: పూర్వ విద్యార్థులు అపూర్వ కలయికతో బి.కొత్తకోట పట్టణంలోని సాయి శ్రీ ఎడ్యుకేషనల్ సెంటర్ 1993– 1994 విద్యా సంవత్సరంలో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థులు తమ కుటుంబ సమేతంగా ప్రముఖ పర్యాటక కేంద్రం హార్సిలీ హిల్స్ లో సందడి చేశారు. అనంతరం అపూర్వ కలయికతో ఒకచోట చేరి తాము చదివిన విషయాలను నెమరు వేసుకున్నట్లు తెలిపారు. 10వ తరగతి వరకు ఇదే పాఠశాలలో చదివి ఎంతో ఉన్నత స్థాయికి ఎదిగి వివిధ ఉద్యోగాలు వివిధ రకాల సంస్థల్లో పనిచేస్తున్న వారు మొత్తం ఒక గూటికి చేరి తాము గతంలో చదివిన రోజులలో చేసిన అల్లర్లు నెమరు వేసుకుని సంతోషంతో గడుపుకోవడం విశేషం. అయితే ఉపాధ్యాయులు చెప్పిన పాఠ్యాంశాలను, క్రమశిక్షణను అలవాటు చేసుకుని పెద్దలను గౌరవించడం, మర్యాదగా పలకరించడం వంటి విషయాలను నేర్పిన ఉపాధ్యాయులను దుశ్శాలు వాలు, పూలమాలలతో వారిని ఘనంగా సత్కరించి వారి ఆశీర్వాదాలు తీసుకొని పండుగ వాతావరణంలా పూర్వ విద్యార్థుల కలయిక కార్యక్రమం చేసుకోవడం చాలా సంతోషంగా ఉందని పూర్వ విద్యార్థులు కొనియాడారు. ఈ విద్యార్థుల అపూర్వ కలయికలో గురువులు మురళి, గౌస్ పీర్, రంగారెడ్డి, అన్సర్, శేఖర్, హరినాథ్, ఇనాయతుల్లా, సుబ్బారెడ్డి,పూర్వ విద్యార్థులు కే. ఖాదర్ వల్లి, నిజాం బేగ్, కాచిపల్లి శంకర్ రెడ్డి, బొమ్మసాని రాజా, మేడా రఘు, మురళి, జిన్నా, నగేష్, తదితరులు పాల్గొన్నారు.

# థాంక్యూ సీఎం సార్,, థాంక్యూ చమర్తి సార్

ఓటు హక్కు లేని ఓటర్లుగా నిలిచిపోయామని, అయితే తమ పరిస్థితిని గుర్తించి తమను పంచాయతీలలో విలీనం చేస్తూ తమకు గుర్తింపునిస్తూ తమకు అన్ని విధాల సహకారం అందించి తమకు స్థానిక సంస్థల్లో ఓటు హక్కు కల్పించిన రాజంపేట పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజుకు, తమకు అన్ని విధాల సుపరిపాలన అందిస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు ,ఒంటిమిట్ట మండల తెలుగుదేశం నాయకులకు కార్యకర్తలకు గ్రామస్తులు ధన్యవాదాలు తెలియజేశారు. మత్స్యకార గ్రామాలుగా ప్రాణం అరచేతిలో పెట్టుకొని బతికే తమకు ప్రభుత్వం గుర్తింపు ఇవ్వడం ఎంతో ఆనందంగా ఉందని, భవిష్యత్తులో తమకు అండగా ఉన్న ప్రతి ఒక్కరి మనం తీర్చుకునే అవకాశం తమకు లభించిందని, అందుకే సగర్వంగా తమకు గుర్తింపు ఇచ్చిన నాయకులకు మత్స్యకారుల తరపున ధన్యవాదాలు తెలియజేస్తున్నాము అని గ్రామస్తులు తెలియజేశారు.

# కుడవలూరు బస్సు సౌకర్యానికి మంత్రి గ్రీన్ సిగ్నల్

సిద్ధమవడంతమకు చాలా ఆనందంగా ఉందని, కుడవ లూరు వెళ్లేందుకు బస్సు సౌకర్యం లేక ఎన్నో ఇబ్బందులు పడ్డామని, తమ బాధను అర్థం చేసుకొని తమ గ్రామఅభివృద్ధికికృషిచేసేందుకుముందుకువచ్చిన మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డికి, పార్లమెంట్ అధ్యక్షులు జగన్మోహన్ రాజు కి నాయకులకు ధన్యవాదాలు తెలియజేస్తున్నామని, భవిష్యత్తులో తమకు మేలు చేసిన వారికి అండగా వారి అడుగుజాడల్లో నడుస్తామని ఆయన తెలియజేశారు. తమ గ్రామం తరపున బస్సుఏర్పాటుగ్రీన్‌సిగ్నల్ఇచ్చిన మంత్రికి, సహకరించిన పార్లమెంట్ అధ్యక్షులకి, ఇతరనాయకులకిపేరుపేరునాకృతజ్ఞతలు తెలియజేస్తున్నామని ఆయన అన్నారు.

# మనుషులపై దోమల దండయాత్ర

– మురికి మయంగా గ్రామపంచాయతీలు

– శ్రద్ధ చూపని సెక్రెటరీలు – లబోదిబో అంటున్న గ్రామస్తులు




**వీరబల్లి, మేజర్‌న్యూస్ :** వీరబల్లి మండలంలో వర్షాకాలం మొదలవుగానే దోమలు తాను ఏమి చేయాలో మీటింగ్ పెట్టుకున్నట్లు వీరబల్లి బస్టాండ్ నందు మనుషులపై దండయాత్ర చేస్తున్నాయి. రోజు శుభ్రం చేయాల్సిన మున్సిపాలిటీ ఉద్యోగులు ఆగస్టు 15 స్వాతంత్ర దినోత్సవం నాడైనా గ్రామాన్ని క్లీన్ అండ్ గ్రీన్ ఉంచాల్సిన అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు ఉండడంతో దోమలు తమ దండయాత్రను ప్రజలపై యదేచ్చగా కొనసాగిస్తూ వారినీ ఆసుపత్రి బెడ్లు ఎక్కిస్తున్నాయి. పంచాయతీ కార్యాలయ సిబ్బంది కేవలం నిధులు ఏ విధంగా స్వాహా చేయాలనే విషయంపై ప్రతిరోజు తర్జన బర్జన పడడం తప్ప గ్రామాన్ని ఏ విధంగా క్లీన్ అండ్ గ్రీన్ గా ఉంచాలని విషయంపై చర్చించుకున్న పాపాన పోలేదని స్థానికులు వాపోతున్నారు. ఇకనైనాపై అధికారులు శ్రద్ధ చూపి గ్రామంలోని మురికి నీటి గుంటలు లేకుండా చేసి ప్రజల ఆరోగ్యానికి రక్షణ కల్పించాలని ప్రజలు వాపోతున్నారు.



## పెన్షనర్ల సంక్షేమం కోసం కృషి చేయాలి



**సుండుపల్లె మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల (పెన్షనర్ల )సంక్షేమం కోసం కృషి చేయాలని అన్నమయ్య జిల్లా పెన్షనర్ల సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రాజగోపాల్ రెడ్డి, శంకరయ్య లు సూచించారు. ఆదివారం సుండుపల్లెలో పెన్షనర్లతో సమావేశమై సుండుపల్లె మండల పెన్షనర్ల సంక్షేమ సంఘాన్ని ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. అధ్యక్ష ప్రధాన కార్యదర్శులుగా మునిరత్నం రాజు,సురేంద్ర నాథ రెడ్డి, గౌరవ అధ్యక్షులుగా సుబ్బరామరాజు,రామకృష్ణారెడ్డి,క్రిష్ణంరాజులను ఎంపిక చేశారు.సహధ్య క్షులుగా లక్ష్మయ్య నాయుడుసుధాకర రెడ్డి,,ఉపాధ్యక్షులుగా శివశంకర రావ్, ఏనాగరాజా,శ్రీనివాసులురెడ్డి,కెనాగరాజలు,కార్యదర్శులుగాసిద్దిరాజు, ధర్మ రాజు,వెంకటరమణ,ఆర్గనైజింగ్‌కార్యదర్శిగానాగబసిరెడ్డి,కోశాధికారిగా మహ బూబ్‌బాషాలనుఎంపికచేసినట్లుజిల్లా అధ్యక్ష కార్యదర్శులు తెలిపారు. సంఘం ఎంపిక అనంతరం పెన్షనర్ల సంక్షేమం కోసం కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు.

## వర్షం పడితే పెద్దమండ్యం మెయిన్ రోడ్డు చిత్తడే

### నీరు నిలువ ఉండడంతో తీవ్ర ఇబ్బంది పడుతున్న ప్రజలు

**పెద్దమండ్యం,మేజర్ న్యూస్ :** వర్షం పడితే పెద్దమండ్యం మెయిన్ రోడ్డు చిత్తడిగా మారుతోంది.వర్షం పడినప్పుడల్లా నీరు మొత్తం రోడ్డుపై నిలువ ఉండడంతో వాహనదారులు,ప్రజల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదు ర్కొంటున్నారు.ముఖ్యంగా మండల కేంద్రమైన పెద్దమండ్యంలోనే ఇటువంటి పరిస్థితి ఉండడం పట్ల ప్రజలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.ఈ పరిస్థితి చాలా రోజులుగా కొనసాగుతున్నప్పటికీ,అధికారులు ఇదే రోడ్డుపై రాకపోకలుసాగిస్తున్నారు.అయినప్పటికీఈ సమస్యపై దృష్టి సారించకపోవడం శోచనీయం.ఈ సమస్యను పలమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ స్పందించలేదని ప్రజలు పేర్కొన్నారు.ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించివర్షపునీరురోడ్డుపైనిలువలేకుండా చూడాలని,తద్వారా వాహ నాలు, ప్రజల రాకపోకలకు ఇబ్బంది లేకుండా చూడాలని విజ్ఞప్తి చేస్తున్నారు.




## శ్రీ కళ్యాణ వెంకటరమణ స్వామి ఆలయంలో శ్రావణమాస పూజలు



**మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ :** శ్రావణ మాసం నాలుగవ శనివారాన్ని పురస్కరించుకొని పుంగనూరు శ్రీ కళ్యాణ వెంకటరమణ స్వామి ఆలయం భక్తులతో కిటకిటలాడింది.ఉదయం నుంచే వేలాదిమంది భక్తులు స్వామి వారి దర్శనం కోసం తరలివచ్చారు.ఇందులో భాగంగా విశ్రాంత డీఎస్పీ సుకుమార్ బాబు స్వయంగా వందలాది మందికి ప్రసాదం పంపిణీ చేశారు.అనంతరం ఆలయ సిబ్బంది అందరికీ నూతన వస్త్రాలను పంపిణీ చేసి సత్కరించారు.కార్యక్రమంలో సీఐ సుబ్బారాయుడు, టిడిపి పట్టణ అధ్యక్షుడు సి.వి. రెడ్డి,ఆర్యవైశ్య సంఘ నాయకుడు రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ఆలయ అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేయడంతో దర్శనం సజావుగా సాగింది.ఈ సందర్భంగా విశ్రాంత డిఎస్పి సుకుమార్ బాబు హిందువులకు శ్రావణమాసం ఎంతో పవిత్ర మైందని,శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి ఆలయంలో నాలుగు వారాలపాటు భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమాలు నిర్వహించారన్నారు.

## శ్రీకృష్ణపరమాత్ముడి కృపాకటాక్షాలు ప్రజలపై ఎల్లవేళలా ఉండాలి

### – కనుగొండ మద్దిరెడ్డి,సర్పంచ్ పసుపులేటి చలపతిల ఆకాంక్ష



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** ప్రజలపై ఎల్లవేళలా శ్రీకృష్ణుడి అనుగ్రహం ఉండాలని తంబళ్లపల్లి మల్లయ్య కొండ మాజీ చైర్మన్ కనుగొండ మద్దిరెడ్డి, కురవంక సర్పంచ్ పసుపులేటి చలపతిలు ఆకాంక్షించారు.మదనపల్లి పట్టణం అనపగుట్ట నందు నిర్మించిన గోవర్ధన్ గిరి ఆలయంలో శ్రీకృష్ణుడిని తంబళ్లపల్లి మల్లయ్యకొండ మాజీ చైర్మన్ కనుగొండ మద్దిరెడ్డి,కురవంక సర్పంచ్ పసుపులేటి చలపతి,ఆయన తనయుడు పసుపులేటి శశి లు దర్శిం చుకున్నారు.వారికిఆలయకమిటీసభ్యులుపుష్పగుచ్ఛం అందజేసి ఘనస్వా గతం పలికి,కండువాలతో సన్మానించారు.అనంతరం పూజ కార్యక్రమంలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.ఈ సందర్భంగా కనుగొండ మద్దిరెడ్డి, సర్పంచ్ చలపతిలు మాట్లాడుతూ శ్రీకృష్ణుడుని దర్శనం చేసుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు.ఆయన ఆశీస్సులు కోసం భక్తులు పెద్దఎత్తున తరలిరావడం,వారి కోసం అన్నదానం వంటి ఏర్పాట్లలను చెయ్యడంపై కమిటీ సభ్యులను అభినందించారు.ఈ కార్యక్రమంలో శంకర్ యాదవ్, రెడ్డెప్ప యాదవ్,ఉప సర్పంచ్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## మదనపల్లెలో వివాహ వేడుకకు హాజరైన మాజీ మంత్రి పెద్దిరెడ్డి

### – ఘనస్వాగతం పలికిన నిస్సార్ అహ్మద్,దేశాయ్ తిప్పారెడ్డి



**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** వైసిపి నాయకుడు చిన్న రెడ్డెప్ప రెడ్డి ఆహ్వానం మేరకు ఆయన కుమారుడు జగదీష్ కుమార్ రెడ్డి,శివ కుమారి వివాహ వేడుకకు పట్టణంలోని ఓ కళ్యాణమండపంలో అత్యంత వైభవంగా జరిగింది.ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి హాజర య్యారు.అదేవిధంగా మదనపల్లె వైసిపి సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ దేశాయ్ తిప్పారెడ్డిలు మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డితో కలిసి పాల్గొన్నారు.పెద్దాయనతో కలిసి వేదికపైకి వెళ్ళి నూతన వధూవరులను నిస్సార్ అహమ్మద్ ఆశీర్వదించి,శుభాకాంక్షలు తెలియ ౦జేశారు.వివాహ వేడుకలకు హాజరైన వైసిపి నాయకులు సన్నిహి తులు ,శ్రేయోభిలాషులను మాజీ మంత్రితో కలిసి నిస్సార్ అహమ్మద్ ముచ్చ టిం చారు.పెద్దాయన పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి నిస్సార్ అహమ్మదును ఆత్మీ యం గాపలకరించారు.జింకాచలపతి,అక్కులప్ప,పెద్దరెడెప్ప రెడ్డి,బాబ్ జాన్,మస్తాన్ రెడ్డి,నాగరాజ రెడ్డి,మహేష్,దండాల రవిచంద్రా రెడ్డి,ఈశ్వర్ నాయక్,మల్లికా ర్జునరెడ్డి,ముజీబ్,కొత్తపల్లెమహేష్‌బాబు,యూనస్,శంకరానంద్ స్వామి,నాగ మణి,వైసిపి నాయకులు,కార్యకర్తలు వివాహానికి హాజరైన వారిలో ఉన్నారు

## విస్తృతంగా వాహనాలు తనిఖీ చేపట్టిన సీఐ బాబు



**సిద్ధవటం మేజర్‌న్యూస్ :** మండల కేంద్రమైన సిద్ధవటం గ్రామ శివారులోని మూలపల్లి క్లాస్ రోడ్డు వద్ద ఒంటిమిట్ట సర్కిల్ ఇన్స్పెక్టర్ బాబు ద్విచక్ర వాహనాలను విస్తృతంగా తనిఖీలు చేపట్టి పలు వాహనదారులకు సూచనలు సలహాలు అందించారు ఈ సందర్భంగా ఆయన ఆదివారం మాట్లాడుతూ హెల్మెట్, వాహన పత్రాలు, లేని ద్విచక్ర వాహనదారులను తనిఖీలుచేపట్టిఒక్కోవాహనానికి185,రూచొప్పున10 ద్విచక్ర వాహనదారు లకుజరిమానా విధించామని సర్కిల్ ఇన్స్పెక్టర్ బాబు అన్నారు మద్యం సేవించి వాహనం నడిపిన, ముగ్గురు వ్యక్తులు వాహనంలో వెళ్లిన కేసులు నమోదు చేస్తామని ఆయన హెచ్చరించారు ఈ కార్యక్రమంలో పోలీసులు పాల్గొన్నారు.

## టిడిపి నాయకులకు శ్రీరామ్ చినబాబు పరామర్శ

### – అన్నివిధాలా అండగా ఉంటానని భరోసా

**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** రెండురోజుల క్రితం మదనపల్లి పట్టణం,చిప్పిలి వద్ద జరిగిన దాడిలో గాయపడిన టిడిపి రాజంపేట పార్లమెంట్ ఎస్టీ సెల్ అధ్యక్షులు,అవికే నాయక్ తాండా సర్పంచ్ నటరాజ నాయక్,తంబళ్లపల్లి నియోజకవర్గం ఐటీడీపి అధ్యక్షులు సాగర్ కుమార్లను ఆదివారం తెలుగు యువతరాష్ట్రఅధ్యక్షులు శ్రీరామ్ చినబాబు పరామర్శించారు.ఈ సందర్భంగా దాడికిజరిగినకారణాలనుఅడిగి తెలుసుకున్నారు. అధైర్య పడవద్దని, అండగా ఉంటానని భరోసా కల్పించారు.ఈ సందర్భంగా శ్రీరామ్ చినబాబు మాట్లాడు తూ రాజకీయాలలో దాడులు సంస్కృతి మంచిది కాదన్నారు. ఏదైనా ఇబ్బంది ఉంటేటిడిపి పెద్దల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిం చుకోవాలన్నారు. టిడిపి నాయ కులపైదాడిజరగడం బాధాకరమని, పోలీసులు దాడి చేసిన వారిని అరెస్టు చేసిచట్టపరమైనచర్యలుతీసుకోవాలనికోరారు.ఈ కార్యక్రమంలో మహ బూబ్ ఖాన్,అమర బండి,శ్రీకాంత్ టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




## కన్నుల పండుగలా ఆడికృతిక,కృష్ణాష్టమి వేడుకలు

### – పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే షాజహాన్ బాషా



**మదనపల్లె రూరల్,మేజర్‌న్యూస్ :** పట్టణంలో పలు ఆలయాల్లో కృష్ణాష్టమి, ఆడికృత్తిక పండుగలను శనివారం అత్యంత వైభవంగా నిర్వహిం చారు.ఈ పర్వదినాల్లో ఎమ్మెల్యే షాజహాన్ బాషా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.నిమ్మనపల్లి రోడ్డులో గల వల్లి దేవసేన శ్రీసుబ్రహ్మణ్యస్వామి ఆలయానికి వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ముందుగా ఆలయ ధర్మ కర్తలు రాచపల్లి అనురాధ సుబ్రహ్మణ్యంలు ఎమ్మెల్యేకి ఘన స్వాగతం పలికారు.అనంతరం స్వామివారి దర్శన భాగ్యం కల్పించి తీర్థప్రసాదాలను అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి ఏడాది ఆడికృత్తిక వేడుకలను శ్రీసుబ్రహ్మణ్యస్వామి ఆలయంలో బ్రహ్మాండంగా నిర్వహిస్తారని,ఈ ఏడాది సైతం ఆలయ ధర్మకర్తలు రాచపల్లి అనురాధ సుబ్రహ్మణ్యంలు భక్తులకు అద్భుతమైన ఏర్పాట్లు చేశారని ప్రశంసించారు.భవిష్యత్తులో ఆలయ అభివృద్ధికి తనవంతు సహాయ,సహకారాలు అందిస్తానని స్పష్టం చేశారు.ఆ సుబ్రహ్మణ్య స్వామి ఆశీస్సులతో ప్రజలంతా సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షిం చారు.ఇందులో భాగంగా ఎమ్మెల్యే భక్తులకు అన్నప్రసాద వితరణ గావిం చారు.అనంతరం ఆలయ ధర్మకర్తలు రాచపల్లి అనురాధ సుబ్రహ్మణ్యంలు మాట్లాడుతూ ఆలయంలో ఆడికృతిక వేడుకలు భక్తిశ్రద్ధలతో నిర్వహించడం జరిగిందని,తమ ఆహ్వానం మేరకు ఆలయానికి విచ్చేసి పూజా కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యేకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు.

# గ్రామాలలో మౌలిక సదుపాయాల సమస్యలు పరిష్కారమే తమ లక్ష్యం



## మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

రామాపురం మేజర్ న్యూస్: మారుమూల గ్రామాలలో సైతం మౌలిక సదుపాయాలు తాగునీటి సమస్య పరిష్కరించడమే తమలక్షమని రాష్ట్ర రవాణా యవజన క్రీడా శాఖల మంత్రి మండిపల్లె రాంప్రసాద్ రెడ్డి అన్నారు మండలంలోని హసనాపురం పంచాయతీలో ఎర్రింగి వాండ్లపల్లి దళితవాడ పెడబల్లి వాళ్ళ పల్లి గ్రామాలలో ఆదివారం ఆయన పర్యటించారు ఈ సందర్భంగా ఆయన పెడబల్లి వాండ్లపల్లిలో నూతనంగా నిర్మించిన రామాలయంలో పూజ నిర్వహించి గ్రామానికి తాగునీటిసమస్య పరిష్కారం కోసం వేసిన వాటర్ స్కీం బోర్ ను ప్రారంభించారు అనంతరం గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతున్న టిడిపికార్యకర్తలను పరామర్శించారు ఎర్రింగి వాండ్లపల్లి దళితవాడలో పర్యటించారు ఈ సందర్భంగా దళితులు గజమాలతో ఆయనకు స్వాగతం పలికారు సందర్భంగా గ్రామ ప్రజలు గ్రామంలోని సమస్యలను ఆయన దృష్టి కి తీసుకొచ్చారు గ్రామంలో తాగునీటి సమస్య సిమెంట్ రోడ్లు త్వరలోనే సమస్యలను పరిష్కరిస్తామని మంత్రిహామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి నాగ సుబ్బారెడ్డి పప్పిరెడ్డి హరినాథ్ రెడ్డి రవి శంకర్ రెడ్డి పెంచల్ రెడ్డి శివారెడ్డి అల్లా బకాష్ పక్కిర రెడ్డి గంగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కార్యకర్తలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటా కస్తూరి



**రైల్వేకోడూరు మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం పెనగలూరు మండలం పెనగలూరు పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు కార్యకర్తల ఆహ్వానం మేరకు పాల్గొని తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలతో సమావేశమై సమస్యలు విని వెను వెంటనే పరిష్కరించిన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కస్తూరి విశ్వనాథ నాయుడు మాట్లాడుతూ ప్రతి మండలం నందు వారానికి రెండు మూడు రోజులు కచ్చితంగా మన తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తల కొరకు పర్యటించి సమస్యలు ఏమైనా ఉంటే వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కరిస్తానని ఈ సందర్భంగా మీకు హామీ ఇస్తున్నాను అని అన్నారు. ఇక్కడ సమస్యలు పరిష్కారం కాకపోతే అవసరమైతే కలెక్టర్ తోగానిసంబంధితమంత్రిలతోకానీ అక్కడ పరిష్కారం కాకపోతే ముఖ్య మంత్రి దృష్టికి తీసుకెళ్లి మీ సమస్యలను పరిష్కరిస్తానని అన్నారు. మనమందరం కలిసికట్టుగా పనిచేయడం వల్లే మన తెలుగుదేశం పార్టీఅఖండమెజారిటీతోకూటమి ప్రభుత్వం ఏర్పాటయిందని అన్నారు. కాబట్టి ఏ ఒక్క కార్యకర్త అధైర్య పడొద్దు అని ఈ సందర్భంగా మీకు తెలియజేస్తున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు ముఖ్య నాయకులు పాల్గొనడం జరిగినది.

# ఈనెల 30వ తేదీన భాజపా ఆధ్వర్యంలో "స్ఫూర్తి" కార్యక్రమం

## – జయప్రదం చేయాలని ఆ పార్టీ నాయకుల పిలుపు



**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** సంచార జాతుల కొరకు ఈనెల 30వ తేదీన తలపెట్టిన స్ఫూర్తి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని బిజెపి నాయకులు పిలుపునిచ్చారు. ఆదివారం మదనపల్లి పట్టణం,సొసైటీ కాలనీ నందు గల జిల్లా బిజెపి కార్యాలయంలో గోడపత్రికలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా అధ్యక్షులు సాయి లోకేష్ హాజరు కాగా కో-ఆపరేట్ సెల్ కో-కన్వీనర్ గోపాల్ రెడ్డి,ఓబిసి జిల్లా అధ్యక్షులు రేపన శివప్రసాద్,జిల్లా ప్రధాన కార్యదర్శి పులి నరేంద్ర కుమార్ రెడ్డి,సీనియర్ నాయకులు బండి ఆనంద్,జిల్లా ఉపాధ్యక్షులు ఆకుల కృష్ణమూర్తి,పట్టణ అధ్యక్షులు మఠం కిరణ్ కుమార్,పూల నాగరాజ,ఓబీసీ రాష్ట్ర కురుముట్ల వెంకటేష్,ఎస్టి మోర్చా జిల్లా అధ్యక్షులు పిల్లస్వామి నాయక్,స్టేట్ కౌన్సిలర్ నెంబర్ బొజ్జప్ప,స్టేట్ మైనార్టీ నాయకుడు షబ్బీర్ అహ్మద్, గుర్రంకొండ మండల అధ్యక్షులు రామాంజులు,కొండయ్య తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆగస్ట్ 31 సంచార జాతుల విముక్త జాతుల దినోత్సవం పురస్కరించుకుని సంచార జాతులం సదాచార వారసులం సంస్కృతుల వారధులమనే నినాదంతో భారతీయ జనతా పార్టీ ఈ నెల 30వ తేదీన విజయవాడ వెన్యూ ఫంక్షన్ హాల్ వద్ద సంచార సమాజాన్ని స్ఫూర్తిప్రధాతలుగా తెలుపుతూ "స్ఫూర్తి" కార్యక్రమాన్ని నిర్వహిస్తుంది. బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పీవీఎన్ మాధవ్పిలుపుతోరాష్ట్రంలోసంచారకులాలపెద్దలనుబిజెపి ఆహ్వాని స్తోందన్నారు. జాతీయ నాయకులు,కేంద్ర మంత్రులు అతిథులుగా పాల్గొనే ఈ కార్యక్రమం ద్వారా సంచార కులాల వృత్తులు కలలు ప్రదర్శించడం శోభయాత్ర నిర్వహించడమే కాకుండా కళాకారులకు ఉద్యమ నాయకులకు అవార్డు గ్రహీతలకు కళాకారులకు సత్కారాలు వుంటాయన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న సంచార సమాజంలో వివిధ సంచార సంఘాలు, మేధావులు, నాకు లు, కులపెద్దలు,యువత, మహిళలు అందరు "స్ఫూర్తి" కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరుచూ ఆహ్వాన కరపత్రికను విడుదల చేశారు. ఒక పెద్ద పండుగలా విముక్త జాతుల దినోత్సవాన్ని జరుపుకునేలా స్ఫూర్తి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు.


# ఆర్టీసీ కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేయండి

## – మంత్రి మండిపల్లె రాం ప్రసాద్ రెడ్డికి నాగూర్ వలి విజ్ఞప్తి



**మదనపల్లె రూరల్,మేజర్న్యూస్ :**
ఏపీఎస్ఆర్టీసీ కార్మికుల న్యాయపరమైన సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలని రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డిని మదనపల్లి ఆర్టీసీ 1,2 డిపోల ఎంప్లాయిస్ యూనియన్ గౌర వాధ్యక్షులు నాగూర్ వలి (షో ఆప్ శీనా) కోరారు. ఆదివారం తెలుగుదేశం నాయకులు గిరీష్ కుమార్,టెంపర్ రాజేష్,ప్రవీణ్ రాయల్ మరియు ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులతోపాటు మంత్రిని నాగూర్ వలి మర్యాదపూర్వకంగా కలిశారు. ఇందులో భాగంగా శాలువా,పుష్పగుచ్ఛం అందజేసి మంత్రిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నాగూర్ వలి మాట్లాడుతూ ఆర్టీసీ అభ్యున్నతి కోసం అహర్నిశలు శ్రమి స్తున్న కార్మికుల శ్రేయస్సును దృష్టిలో ఉంచుకొని వారి న్యాయపరమైన సమ స్యలను పరిష్కరిం చాలన్నారు. అదేవిధంగా మహిళలకు ఉచిత ఏపీఎస్ఆర్టీసీ బస్సు ప్రయాణం ప్రారంభించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. అంతేకాకుండా త్వరలోనే మదన పల్లి ఆర్టీసీ 1,2 డిపోలను సందర్శిం చాలని మంత్రిని ఆహ్వానించామన్నారు. దీనిపై మంత్రి మాట్లాడుతూ ఆర్టీసీ కార్మికుల న్యాయపరమైన సమస్యలను ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానన్నారు. ఆర్టీసీలో ఉచిత ప్రయాణం పథకంతో మహిళలంతా ఆనందంతో ఉన్నారని ఆయన పేర్కొ న్నారు. త్వరలోనే మదనపల్లి పర్యటనకు వస్తానని మంత్రి హామీ ఇచ్చారు.

# వివాహానికి హాజరైన ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అరవ శ్రీధర్




**ఓబులవారిపల్లె మేజర్న్యూస్ :**
రైల్వే కోడూరు నియోజకవర్గం ఓబులవారి పల్లి మండలం ముక్కావారిపల్లె గ్రామానికి చెందినకప్పల బాబు రాజేశ్వరి వారి కుమార్తె కుసుమ,మారేళ్ళచిన్నయ్య,ఈశ్వరమ్మ కుమారుడు అనీల్ ల వివాహమునకు ముక్కావారి పల్లె ప్రధాన రహదారిలో ఉన్న తిరుపతి తిరుమల దేవస్థాన కళ్యాణ మండపము నందు నిర్వహించిన కళ్యాణ మహోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్ స్థానిక ఎమ్మెల్యే శాసనసభ్యులు అరవ శ్రీధర్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. కార్యక్ర మంలో కూటమి నాయకులుకార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# మిట్స్ కళాశాల ప్రిన్సిపాల్గా డాక్టర్ పి.రామనాథన్ నియామకం

## – మిట్స్ యూనివర్సిటీ ఛాన్సలర్ ఎన్.విజయ భాస్కర్ చౌదరి వెల్లడి

**కురబలకోట,మేజర్న్యూస్ :**
మదనపల్లెసమీపంలోనిమదనపల్లె ఇనిస్టి ట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (మిట్స్ కళాశాల)ప్రిన్సిపాల్గా డాక్టర్ పి.రామనాథన్ నియమించినట్లు మిట్స్ డీమ్డ్ టు బి యూనివర్సిటీ ఛాన్సలర్ వ్యవస్థాపకుడు డాక్టర్ఎన్.విజయ భాస్కర్ చౌదరి తెలిపారు. కళాశాల యూనివర్సిటీ స్థాయికి వెళ్లిందని కళాశాలలో బి.టెక్ ద్వితీ య,తృతీయ నాలుగవ సంవత్సరం విద్యార్థులు ఇంజనీరింగ్కళాశాలలో చదువుతూ అనంతపురం జె.ఎన్.టి.యు.ఏ యూని వర్సిటీ క్రిందనే ఉంటారని వారికి ప్రిన్సి పాల్గా డాక్టర్ పి.రామనాథన్ ప్రిన్సిపాల్గా వ్యవహరిస్తార న్నారు. యూనివర్సిటీఛాన్సలర్ వ్యవస్థాప కుడు డాక్టర్ ఎన్.విజయ భాస్కర్ చౌదరి నియామక పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్ర మంలో విశ్వవిద్యాలయ ప్రో-ఛాన్సలర్ ఎన్.ద్వారకానాథ్,యాక్టింగ్ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ సి.యువరాజ్ పాల్గొన్నారు.



# ప్రజా నాయకునికి జేజేలు...పంతగాని జన్మదిన వేడుకలు అదరహో

















# కానగల భాస్కర్ పార్థివదేహానికి నివాళులర్పించిన బత్యాల



**రైల్వేకోడూరు మేజర్ న్యూస్** : రైల్వేకోడూరు పట్టణం కొత్తకోడూరు నివాసి కానగల సుబ్బరాయుడు కుమారుడు కానగల భాస్కర్ నిన్న ఉదయం ఆకస్మికంగా మృతి చెందగా పార్థివదేహానికి పూలమాలవేసి నివాళులర్పించి కుటుంబసభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలియజేసిన మాజీ ఎమ్మెల్సీ, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్యాల చంగల్ రాయుడు. ఈ కార్యక్రమంలో పలువురు కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు, బంధువులు, స్నేహితులు తదితరులు పాల్గొన్నారు.



# దొంగ పెన్షన్లు ఏరివేత అన్నారు మరి దొంగ ఉద్యోగాల ఏరివేత ఎన్నడు



**పుల్లంపేట, మేజర్‌న్యూస్ :** పింఛన్‌అంతా మాయ. 1983 నుండి 2018 వరకు బోగస్ సర్టిఫికెట్స్ పొంది చెవుడు మూగ మరియు అంగ వైఖల్యం (ఆర్తో) అందులు టీచర్స్, ఇతర ఉద్యోగులుగా ఉన్న వారిని కూడా సర్టిఫికెట్స్ రివేరిఫికేషన్ చేసి వికలాంగులకు న్యాయం చేయుదురని కోరుకుంటూ మనవి. కేవలం 6000/–కోత పెట్టి వేలు లక్షలు తీసికుండే దొంగ సర్టిఫికెట్లను వదలడము మంచిది కాదు. ఏప్రభుత్వం బోగస్ సర్టిఫికెట్లను ఇచ్చింది అనేది సమస్య కాదు వాటి వలన ఎంతమంది అనవసర పెన్షన్లు పొందుతున్నారు, అనర్హు లైనప్పటికీ ఉద్యోగాలు పొందారో దొంగ సర్టిఫికెట్స్ తో ఉద్యోగాలు (టీచర్స్) ఇచ్చినారో వెరిఫై చేసీ మీ యొక్క ఘనతను ప్రజలకు తెలియ చేయ వలసిన భాద్యత సి.యం.,డిప్యూటీ సి.యం. పవన్ కళ్యాణి మీద ఉన్నది. ప్రస్తుతము జరిగిన వెరిఫికేషన్ నందు నిజమైన వారు కుడా చాలా మంది నష్టపోయారు అనేది చర్చనియాంసముగాఉన్నదని విభిన్న ప్రతిభావంతుల సమైక్య సేవా సంఘ అధ్యక్షులు మల్లు సుబ్బనరసారెడ్డి తెలియజేశారు.

# వధూవరులను ఆశీర్వదించిన ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అరవ శ్రీధర్

**రైల్వేకోడూరు మేజర్‌న్యూస్** : అన్నమయ్య జిల్లా, రైల్వే కోడూరు, గిరిజమ్మ వీధి వాస్తవ్యులు షేక్ జవహర్ లాల్ కుమార్తె నూర్–ఇ–చష్మి షేక్ అన్వర్ బాషా నిఖాహ్ రైల్వే కోడూరు, యం.జి. రోడ్డు లోని తేజ కళ్యాణ మండపం నందు నిర్వహించడం జరిగింది. ఈ వేడుకకు ముఖ్య అతిథిగా హాజరైన ప్రభుత్వవిప్‌రైల్వేకోడూరుశాసనసభ్యులుఅరవ శ్రీధర్ నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈకార్యక్రమంలో ఎన్డీఏ కుటమి నాయుకులు పాల్గొన్నారు



# అక్రమ నిర్మాణాల ఆరోపణలపై తహసీల్దార్ విచారణ

2008లో తమకు కేటాయించారని లబ్ధిదారులు స్పష్టం – సొసైటీ రామచంద్రకు సంబంధం లేదని వెల్లడి




**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** పట్టణంలోని అమ్మ చెరువుమిట్ట వెలుగు స్వచ్ఛంద సంస్థకు వెనుక అక్రమ నిర్మాణాలు చేస్తున్నారని సిపిఐ నాయకులు ఆరోపణలు చేసిన నేపథ్యంలో ఆదివారం మదనపల్లి మండల తహసీల్దార్ కిషోర్ కుమార్ రెడ్డి విచారణ నిర్వహించారు. వెలుగు సంస్థ వెనుక భాగాన అక్రమంగా భవన నిర్మాణాలు చేస్తున్నారని, ఇందులో సొసైటీ రామచంద్ర మరియు రెవిన్యూఅధికారులహస్తంవుందనిచేసిన ఆరోపణలపైన ఇంటి నిర్మాణ పనులు చేస్తున్న అందరిని ఆధారాలతో తహసీల్దార్ కార్యాలయానికి రావాలని కోరారు. దీనిపైతహసీల్దారుకునిర్మాణ పనులు చేస్తున్న వారి వద్ద వున్న ఆధారాలను, రెవెన్యూ రికార్డులతో తహసీల్దార్ పరిశీలించారు. ఈ సందర్భంగా బాధిత లబ్ధిదారులు మాట్లాడుతూ తమకు 2008 సంవత్సరంలో పేదలుగా తమను అప్పటి రెవిన్యూ అధికారులు గుర్తించి ఇంటి పట్టాలను మంజూరు చేశారని తెలిపారు. అయితే తమకు కేటాయించిన స్థలాల్లో పెద్దపెద్ద బండరాళు ఉండటం,నిర్మాణంపనులుచేసుకోవడానికి అనువుగాలేనికారణంతోతమకుఆర్థికపరిస్థితి బాగులేక పోవడం వలన దశల వారీగా స్థలాన్ని చదును చేసుకుని ఇప్పుడు నిర్మాణం చేపట్టడానికి పనులు మొదలు పెట్టడం జరిగిందన్నారు. తాము ఎవరికీ డబ్బులుఇవ్వలేదని,సొసైటీరామచంద్రకు ఇందులో ఏలాంటిసంబంధంలేదన్నారు. ఆయనకు సంబంధంలేనివిషయంలోలాగడం సమంజసం కాదన్నారు. తమకుఅప్పుడురెవిన్యూ అధికారులు ఇచ్చిన ఇంటిపట్టాలుపరిశీలించిన అనంతరం తహసీల్దార్ కూడఇంటినిర్మాణపనులు చేసుకోవచ్చునని సానుకూలంగాచెప్పడంజరిగిందని పేర్కొన్నారు. ఇప్పటికైనాపేదలునివేశాలపైన అసత్య ఆరోపణలు చేయడం మానుకోవాలని హితవు పలికారు.

# హంద్రీ-నీవా కాలువపై వంతెన నిర్మించి ఇబ్బంది లేకుండా చూడండి

– నల్లగుట్టపల్లె గ్రామస్తుల నిరసన



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** తమ గ్రామానికి వ్యవసాయ పొలాలకు మధ్యన హంద్రీ–నీవా కాలువ ఉందని,ప్రస్తుతం కాలువ నిర్మాణం పూర్తి చేసి నీళు విడుదలచేస్తామని అధికారులు చెబుతున్నారని ,దీంతో తమ పొలాలకు వెళ్లేందుకు దారి ఉండదని,తమ కులాలకు వెళ్లేందుకు వంతెన ఏర్పాటు చేసిన అనంతరం కాలువ పనులు చేపట్టాలని నల్లగుట్టపల్లి గ్రామస్తులు ఆదివారం కాలువలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా పలువురు గ్రామస్తులు మాట్లాడుతూ గతంలో కాలువ నిర్మాణం చేసిన అనంతరం తమ పొలాలకు వెళ్లేందుకు సొంతంగా మట్టితోలి కాలువ గుండా వెళ్లేందుకు మట్టి రోడ్డును ఏర్పాటు చేసుకున్నామన్నారు. అప్పటి నుండి వంతెన ఏర్పాటు చేస్తామని అధికారులు చెబుతున్నారేగాని నిర్మించలేదన్నారు. ఈ సమస్యను జిల్లా కలెక్టర్,సబ్ కలెక్టర్,సంబంధిత అధికారులు దృష్టికి తీసుకెళ్లామన్నారు. ఒకవేళ కాలువలో నీరు వదిలితే ఆ నీటిలో పాడిఆవులు,రైతులు రాకపోకలు సాగించాలంటే తీవ్ర ఇబ్బందులు ఎదురవుతాయని,నీటి ప్రవాహం ఎక్కువైతే కొట్టుకుపోయే ప్రమాదం ఉందనిఆవేదన వ్యక్తం చేశారు. కాలువ నిర్మాణానికి తాము వ్యతిరేకం కాదని,అయితే ఆవులు,ప్రజలు రాకపోకలు సాగించడానికి సౌకర్యం కల్పించిన తర్వాత నీరు వదలాలని వారు స్పష్టం చేశారు. ఇప్పటికే కాలువగుండా అటువైపు దాటేందుకు వెళ్లే సమయంలో పలుమార్లు మహిళలు పడిపోయి గాయాలపాలైన సంఘటనలు అనేకమన్నారు. దీనిని దృష్టిలోఉంచుకొనిహంద్రీ–నీవాఅధికారులు నిర్మించిఇబ్బందులులేకుండాచూడాలని విజ్ఞప్తి చేశారు.

# వై కోటకు స్త్రీ శక్తి పథకం ఫ్రీ బస్సును నడపండి




వ్యవసాయ కార్మిక సంఘం డిమాండ్

**రైల్వే కోడూరు రూరల్ మేజర్ న్యూస్ :** కూటమి ప్రభుత్వం ఆంధ్ర రాష్ట్రమంతటా ప్రారంభించిన మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం మంచి కార్యక్రమం అని వై కోట వ్యవసాయ కార్మిక సంఘం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పండుగోల మణి వ్యవసాయ కార్మిక సంఘం కార్యదర్శి ఎం జయరామయ్య ఫ్రీ బస్సు కోడూరు నుండి వై కోటకు నడపాలని డిమాండ్ చేస్తున్నాం. అలాగే ఓబులవారిపల్లి మండలం వై కోట గ్రామంలో సుమారు 4వేల పైన కుటుంబాలు ఉన్నాయి. అదేవిధంగా అదే దారిలో అనేక గ్రామాలు ఉన్నాయి . ఇలాంటి గ్రామాలకు స్త్రీ శక్తి ఉచిత బస్సును నడపాలని అక్కడ స్థానికులు కోరుకుంటున్నారు .వై కోట దారి నుంచి చాలా మంది విద్యార్థులు, పేదలు వ్యవసాయ కూలీలు బడుగు బలహీన వర్గాల వాళ్ళు రోజు రైల్వే కోడూరు కి వెళ్లే వారికి ప్రయోజనకరంగా ఉంటుందని, అలాగే విద్యార్థులతల్లిదండ్రులుస్థానికులు తెలియజేస్తున్నారు. వైకోట ప్రాంతానికి చుట్టూ ప్రక్కల దారిలో చాలా వరకు గ్రామాలు ఉన్నాయి. సున్నపురాళ్లపల్లె అద్దెపల్లె ,వెంగమరాజుపోడు, చలం పాలెం అనంతరాజుపేట రైల్వే స్టేషన్ , నారాయణ రాజు పోడు, రామయ్య పాలెం, అనంత రాజు పేట గ్రామాల వారికి కూడా ఉపయోగకరంగా ఉంటుందని వారు తెలియజేశారు. అలా జరగని పక్షంలో వైకోట గ్రామం నుంచి మహిళలతో పాటు వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో రైల్వే కోడూరు బస్టాండు దగ్గర నిరసన తెలియజేస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి ఎం జయరామయ్యతో పాటు వ్యవసాయ కార్మిక సంఘం నియోజకవర్గ కార్యదర్శి కె వెంకటరమణ మల్లికా వెంకటరమణ కటారి గోపాల్ స్థానికులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# 28వ మహాసభను జయప్రదం చెయ్యండి : భవన నిర్మాణ కార్మికులు



**రాజంపేట, మేజర్‌న్యూస్:** రాజంపేట ఆర్ అండ్ బి బంగ్లా వద్ద ఆదివారం భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 23వ తేదీన ఒంగోలు మహానగరంలో రాష్ట్ర భారత కమ్యూనిస్టు పార్టీ జరిగే రాష్ట్ర 28వ మహాసభను జయప్రదం చేయాలని భవన నిర్మాణ కార్మికుల ఆధ్వర్యంలో వాల్ పోస్టర్లు విడుదల చేయడం జరిగింది కావున కార్మికులందరూ భారీగా తరలి రావాలని ఈ మహాసభను జయప్రదం చేయాలని అన్నమయ్య జిల్లా భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షులు గాలి చంద్రయ్య ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి ఈ సికిందర్ వారు మాట్లాడుతూ సంఘ టితంగా కార్మికులకు ప్రత్యేక చట్టాలు అమలు చేయాలని అలాగే కార్మికుల హక్కులను కాలరాస్తున్న ప్రభుత్వాలు కార్మికులకు కావలసిన సౌకర్యాలు కల్పించడంలో విఫలమయ్యాయని మహాసభలో ప్రభుత్వాలనిర్లక్ష్యాన్ని ఎండ కడతామని కార్యచరణ రూపొందిస్తామని నిర్మాణ రంగ కార్మికులకు అడ్డాల దగ్గర మంచినీటి సౌకర్యం బాత్రూములు సరుకలయం వర్షం వచ్చినా తడవకుండా సౌక ర్యాలు అనేక సౌకర్యాలు కల్పించాల్సిన సౌకర్యం ప్రభుత్వాల మీద ఉంది అలాగే భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణం నాయకులు అలాగే వేముల నరసింహ గుగ్గిళ్ళ శ్రీనివాసులు రాముడు జమాల్ బాషా పి సుబ్రహ్మణ్యం కాయల రమణ గడిగారి రమణ రంగన్న పి జయరాం కె నారాయణ భీమయ్య మల్లీ శ్రీరాములు భాష మహేష్ కార్మికులు పాల్గొన్నారు.

# విద్య,వైద్యం,ఉపాధికి దూరంగా యానాది కుటుంబాలు

ఇంటి స్థలాలు కేటాయించి యానాది కుటుంబాలను ఆదుకోవాలి – ఆ కుటుంబాలను పరామర్శించిన సిపిఐ నాయకులు





**మదనపల్లె రూరల్,మేజర్‌న్యూస్ :** రామసముద్రం మండలం,అరికెల గ్రామపంచాయతీ,గౌనివారిపల్లి దగ్గర అడ్డకొండలో అనాధలుగా నివసిస్తున్న యానాదుల కుటుంబాలను ఆదివారం సిపిఐ నాయకులు కలిశారు. ఈ సందర్భంగా సిపిఐ మదనపల్లి నియోజకవర్గ కార్యదర్శి మురళి మాట్లాడుతూ 15 సంవత్సరాలుగా సమాజానికి దూరంగా దట్టమైన అరణ్యంలో 10 కుటుంబాలు యానాదులు అటవీ సంపదపైన ఆధారపడి జీవనం కొనసాగిస్తున్నారని,వీరు 15 సంవత్సరాలుగా దుర్భర జీవితాన్ని కొనసాగిస్తున్నారని,పలు దఫాలు ప్రభుత్వ కార్యాలయాలు చుట్టూ,అధికారులు చుట్టూ తిరిగి మాకు నివసించడానికి ఇంటి స్థలాలు ఇవ్వండి మేము ఈ అడవిలో చాలా దారుణమైనటువంటి పరిస్థితులు ఎదుర్కొంటున్నము,మా పిల్లలకు చదువులేదు, మాకు వైద్యం,ఉపాధి లేదు,రేషన్ కార్డు లేకపోవడం వల్ల మాకు తినడానికి రేషన్ బియ్యం కూడ అందడం లేదు,రేషన్ బియ్యాన్ని కిలో బియ్యం 35 రూపాయలు పెట్టి కొనుకొంటున్నామని,మాకు పల్లెకు దగ్గరగా ఇంటి స్థలాలు కేటాయిస్తే ఆ ప్రాంతంలో వ్యవసాయ కూలీలుగా మాకు ఉపాధి దొరుకుతుందిని,మా పిల్లలకు ప్రభుత్వ బడుల్లో చదువుకోవడానికి అవకాశం దొరుకుతుందిని,వైద్య సదుపాయాలు అందుబాటులో ఉంటాయని రెండు చేతులు ఎత్తి మొక్కని అధికారులు లేరని కన్నీరు పెట్టుకున్నారు.సిపిఐగా స్థానిక ఎమ్మార్వో,మదనపల్లి సబ్ కలెక్టరుని కోరేది ఏమంటే అటవీ ప్రాంతంలో ఉన్న యానాది కుటుంబాలకు గౌనివారిపల్లి సమీపంలో సర్వేనెంబర్ 29లో 2.64 సెంట్లు ప్రభుత్వ భూమి ఉందని,ఈ ప్రాంతంలో ఇప్పటికే పది యానాది కుటుంబాలు నివసిస్తున్నారని,ఈ ప్రాంతంలోనే అటవీ ప్రాంతంలో ఉన్న కుటుంబాలకు కూడా ఇంటి స్థలాలు కేటాయించి ప్రభుత్వ ఇల్లు మంజూరు చేస్తే,వారికి నివాసంతోపాటు విద్య, వైద్యం,ఉపాధి దొరుకుతుందని,ప్రభుత్వానికి కూడా వీరికి మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేయడానికి అనుకూలంగా ఉంటుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మదనపల్లి మండల కార్యదర్శి రెడ్డిశేఖర్, కిషోర్, హరికుమర్,రెడ్డెమ్మ మరియు బాధిత కుటుంబాలు పాల్గొన్నారు.

# ఈనెల 18న సోమవారం కలెక్టరేట్లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక

- రాయచోటిలో జరగనున్న పిజిఆర్ఎస్ కార్యక్రమంలో అందుబాటులో ఉండనున్న గాలివీడు, కె.వి పల్లె మండలాల తాహసిల్దార్లు
- అర్జీలపై సమాచారం కొరకు మీకోసం కాల్ సెంటర్ నెంబర్ 1100ను సంప్రదించగలరు
- జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి

**రాయచోటి, మేజర్ న్యూస్** : ప్రజల నుంచి వారి సమస్యలను స్వీకరించి, వాటిని పరిష్కరించేందుకు ఈనెల 18న సోమవారం ఉదయం 10.00గం.ల నుండి ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమాన్ని అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటితో పాటు గ్రామ, మండల, డివిజన్ స్థాయిలో నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. కలెక్టరేట్లో స్వీకరించే అర్జీలను త్వరగా పరిష్కరించేందుకు గాలివీడు, కె.వి పల్లె, మండలాల తాహసిల్దార్లు రాయచోటిలో జరగనున్న పిజిఆర్ఎస్ కార్యక్రమంలో అందుబాటులో ఉంటారని ఈ సందర్భంగా తెలిపారు.




అర్జీదారులు వారి యొక్క అర్జీలను జిల్లా కలెక్టరేట్ కు వచ్చే అవసరం లేకుండా meekosam.ap.gov.in వెబ్సైట్ నందు నమోదు చేసుకోవచ్చని, వారి యొక్క అర్జీల నమోదు మరియు నమోదైన అర్జీల యొక్క ప్రస్తుత స్థితికి సంబంధించిన సమాచారాన్ని తెలుసుకునేందుకు 1100 నెంబర్ను సంప్రదించగలరని ఆ ప్రకటనలో పేర్కొన్నారు. అర్జీదారులు తమ అర్జీలను సంబంధిత గ్రామ, మండల, డివిజన్లలో అధికారులకు ఇవ్వాలని ఆయన సూచించారు. మండల, డివిజన్ స్థాయిలో సమస్యలు పరిష్కారం కాని అర్జీదారులే జిల్లా కేంద్రంలో జరిగే ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి రాగలరని తెలిపారు.

# శ్రమదానంతో చెరువు కట్టకు మరమ్మత్తులు



**సుండుపల్లి మేజర్ న్యూస్** : సుండుపల్లి మండలం రాచం వాండ్లపల్లి, పత్తి వాండ్లపల్లి గ్రామాల సమీపంలో రాతి చెరువు వరుణ దేవుడు కరుణించి ఇటీవల కురుస్తున్న వర్షాలకు నిండి మొరవపోతోంది. అయితే చెరువుకు మరమ్మతులు చేయని కారణంగా తెగిపోయే ప్రమాదం ఉందని గ్రామస్తులు ఇరిగేషన్ ఏఈ నాగేంద్ర నాయక్ కు పలు మార్లు సమస్యను విన్నవించారు. కాని వారు పట్టించుకోకపోవడంతో చందాలు ప్రోగు చేసుకుని ఆదివారం చెరువు కట్టకు మరమ్మత్తు లు రైతులు చేసుకున్నారు.



# పించా ప్రాజెక్ట్ నీటిని విడుదల చేయుటకు కలెక్టర్ రాక

**సుండుపల్లి మేజర్‌న్యూస్ :** అన్నమయ్య జిల్లా సుండుపల్లి మండలం ముడుంపాడు గ్రామపంచాయతీలో వెలిసిన పింఛ ప్రాజెక్టుకు ఉపలతలే ఆవర్తనముతో, అల్పపీడనాలతో గత పది రోజుల నుంచి కురుస్తున్న వర్షానికి పించ ప్రాజెక్టుకి వరదనీరు రావడంతో నీరు విడుదల చేయుటకు జిల్లా కలెక్టర్‌చామకూరి శ్రీధర్ హాజరవుతున్నట్లు టిడిపి మండల అధ్యక్షుడు రెడ్డప్ప ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అలాగే టిడిపి పార్లమెంట్ అధ్యక్షుడు జగన్మోహన్‌రాజుకూడా ఈ కార్యక్రమానికి హాజరవుతున్నట్లు తెలియజేశారు.

# విరగబూసిన బ్రహ్మ కమలాలు

– ఆసక్తిగా తిలకిస్తున్న ప్రజలు

**బి.కొత్తకోట,మేజర్‌న్యూస్:** పట్టణంలోని కరెంట్ కాలనీ నందు నివాసం ఉంటున్న తుమ్మగింజల వెంకటరమణ ఇంటి ఆవరణంలో బ్రహ్మ కమలాలు విరగబూశాయి. సహజంగా ఒకటి,రెండు,మూడు పూలు మాత్రమే ఇవి పూస్తాయి,అలాంటిది తుమ్మగింజలు వెంకటరమణ ఇంటి ఆవరణంలో చాలా పూలు పూయడంతో,ఈ పూలను చూడడానికి పట్టణ ప్రజలు పెద్దఎత్తున తరలివస్తున్నారు. ఈ సందర్భంగా వెంకటరమణ మాట్లాడుతూ మా ఇంటి ఆవరణంలోబ్రహ్మ కమలం చెట్టు ఉందని,సాధారణంగా ఒకటి నుండి మూడు పూలు మాత్రమే వస్తాయని అలాంటిది,ఈ ఏడాది చాలా ఎక్కువ సంఖ్యలో పూలుపూసాయన్నారు. ఈ అరుదైన దృశ్యానికి మా ఇల్లు వేదిక కావడంఎంతో ఆనందంగాఉందనిఆయనతెలిపారు. అదేవిధంగా ఈ బ్రహ్మ కమలాల అద్భుత దృశ్యాన్ని పట్టణ ప్రజలు తమ చారవాణిలలో తీపిగుర్తుగా బంధిస్తున్నారు.





# ఆర్టీసీ బస్టాండా...పందుల దొడ్డా

ఆర్టీసీ బస్టాండ్ లో పందుల స్వైర విహారం ▪ కొత్త బస్టాండ్ లో నివసిస్తున్న ప్రజలకు జ్వరాలు ▪ ఏమీ పట్టనట్లు ఆర్టీసీ అధికారులు



**చిట్వేలి, మేజర్‌న్యూస్ :** ఎప్పుడు ప్రజలతో రద్దీగా ఉంటూ ప్రజల సౌకర్య లను గుర్తించాల్సిన ఆర్టిసి అధికారులు ఆర్టీసీ బస్టాండ్ ఉందన్న మాట కూడా మరిచారు. అది ఎక్కడో కాదు చిట్వేలి నడిబొడ్డున కొత్త బస్టాండ్ లో ఆర్టీసీ బస్టాండ్ దుస్థితి ఒక వైపు పందుల స్వైర విహారం మరోవైపు పిచ్చి మొక్కలు విషపూరిత పాములు తిరుగుతూ ప్రయాణికులను భయప్రాంతులకు గురిచేస్తుంది. పందుల వల్ల వాటి సంచారం బస్టాండ్ వద్ద ఉంటే ప్రయాణికుల అక్కడ నిలిచేందుకు కూడా ఆ దుర్గంధం భరించలేక బస్టాండ్లో నిలువను చోటు కూడా లేని పరిస్థితి అక్కడ ఏర్పడింది. ఏమాత్రం ఆలనా పాలన ఆర్టీసీ బస్టాండు వైపు చూసిన వారే లేరని అటు ప్రయాణికులు ఆ ప్రాంత ప్రజలు అంటు న్నారు. ఆర్టీసీ జిల్లా అధికారి గతంలో అక్కడ ఒక ఆర్టీసీ అధికారిని నియమించి ప్రజల సహకారంతో దాతల సహకరించిన వారితో మరుగుదొడ్లను బాగు చేయించి ఆర్టీసీ బస్టాండ్ బాగుంటుందని అనుకున్నారు. ఆ జిల్లా అధికారి బదిలీపై వెళ్లగానే ఈ ఆర్టీసీ బస్టాండ్ పై చూసే అధికారి లేకుండా పోయారని ఆరోపణలు గుప్పు మంటున్నాయి .ఆర్టీసీబస్టాండ్‌అనగానే ప్రయాణికు లకు కూర్చుండేందుకు కనీస ఏర్పాట్లు కూడా చేయని దుస్థితి. త్రాగునీరు ఉండదు. విద్యుత్ సౌకర్యం ఉండదు. పగలు కంపు రాత్రులు వంపుగా ఉం టుంది అక్కడ ప్రయాణికులు ఉండవలసిన చోట ఆ ఆర్టీసీ బస్టాండ్ ఒక బూత్ బంగ్లాల తయారైందన్న విమర్శలు లేకపోలేదు. కొత్త బస్టాండ్‌లో నివసిస్తున్న ప్రజలు పందుల బెడదతో జ్వరాలబారిన పడి లబోదిబోమంటున్న ఏ అధికారి పట్టించుకోలేదనిఆ ప్రాంత ప్రజలు వాపోతున్నారు.

**ప్రభుత్వం ఆర్టీసీ బస్టాండ్ మరమ్మతులకు నిధులు మంజూరు :** రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీసీ బస్టాండ్లో మరమ్మత్తుల కోసం ఆలనా పాలనా కోసం నిధులు మంజూరైనట్లు సమాచారం కానీ ప్రభుత్వం విడుదల చేసిన నిధులు చిట్వేలి ఆర్టీసీ బస్టాండ్కు వర్తించవని ప్రయాణికులు ప్రజలు ప్రశ్నించే పరిస్థితి నెలకొంది. ఆర్టీసీ ఉన్నత స్థాయి అధికారులు మాత్రం ఏమీ పట్టనట్లు వ్యవహరిస్తు న్నారన్న ప్రజల నుంచి వచ్చే మాటలకు సమాధానాలు చెప్పే అధికారి లేకుండా పోయారు. ఏ బస్సు ఎక్కడ ఎప్పుడు వస్తుంది? ఎక్కడికి వెళు తుంది అని తెలుపవలసిన అధికారి కూడా ఆ బస్టాండ్ లో లేకపోవడం దురదృష్టకరం చిట్వేలి ఒక కరువు మండలం అని అధికారులు మరిచి నట్లున్నారని ప్రయాణికులు అంటున్నారు. పందుల బెడద ఊరిలోకి ఊరపందులను వదిలేసే ఆ యజమానిపై ఎటువంటి చర్యలు కూడా ఏ అధికారి ఎందుకు చొరవ చూపడం లేదన్న ప్రశ్నకు సమాధానం ఇచ్చే అధికారి లేడని ఆ ప్రాంత ప్రజలు ఆవేదన చెందారు. పందులు తిరగడం ద్వారా విషద్వరాలు దోమల ఉత్పత్తి తో పాటు పలు రోగాల బారిన ప్రజలు పడుతున్న అటు ఆరోగ్య శాఖ అధికారులు మరోవైపు మండల పరిషత్ అధికారులు నెమ్మకు నీరతునట్లు వ్యవహరిస్తున్నారని విమర్శలు ఉన్నాయి. ఒక్కసారి ఆర్టీసీ ఉన్నత స్థాయి అధికారులు వచ్చి చూస్తే అర్థమవుతుంది సాయంత్రం అయితే చాలు అక్కడ ప్రయాణికులు ఉండరు మందుబాబులకు అడ్డాగా మారింది ఇక ప్రయాణికులు ఎక్కడ పోయి ఉంటారు చిమ్మ చీకటి ఆ చీకటిలో నిలుచుకొని ప్రయాణికులు ఉండలేక బస్సు కోసం వేచి చూడాలన్న ఆ బస్టాండ్ లో ఉండలేని పరిస్థితి ఏర్ప డిందని అటు ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇకనైనా ఉన్నత స్థాయి అధికారులు చొరవ చూపి రాష్ట్ర ప్రభుత్వం మరమ్మత్తులకు విడుదల చేసిన నిధులు ఆర్టీసీ బస్టాండ్ కూడా వినియోగించాలని పూర్తిస్థాయిలో మరుగుదొడ్లు త్రాగునీరు విద్యుత్ వంటి వసతులను ఏర్పాటు చేసి ఆర్టీసీ బస్టాండ్ లో ఒక అధికారిని ఏర్పాటు చేసి ప్రయాణికులకు సహకరించాలని ఉన్నత స్థాయి అధికారులను వేడుకుంటున్నారు.





# యానాది కులాన్ని బలిజ కులంలో చేరిస్తే ఊరుకోం

– రాయల్ పీపుల్స్ ఫ్రంట్,రాష్ట్ర కాపునాడు హెచ్చరిక




**మదనపల్లి టౌన్,మేజర్ న్యూస్ :** యానాది కులాన్ని గిరి బలిజలుగా మార్పు చేస్తూ ప్రభుత్వం వెలువరచిన ఉత్తర్వులు వెనక్కి తీసుకోవాలని రాయల్ పీపుల్స్ ఫ్రంట్,రాష్ట్ర కాపునాడు సంయుక్తంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆదివారం మదనపల్లె ప్రెస్ క్లబ్ నందు పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్పిఎఫ్ వ్యవస్థాపక అధ్యక్షుడు రెడ్డి శేఖర్ మాట్లాడుతూ ఘనమైన చరిత్ర కలిగిన బలిజలపై పాలకులు చిన్నచూపు చూడటం తగదన్నారు. ఒక కులాన్ని మరొక కులంలో చేర్చే ముందు కుల పెద్దలను,కుల సంఘం నాయకులను మాట మాత్రం సంప్రదించకుండా నిర్ణ యంతీసుకోవడం సహేతుకం కాదన్నారు. ప్రభుత్వం ఏర్పాటుకు సహకరించిన బలిజలపై చిన్నచూపు చూస్తే భవిష్యత్తులో తీవ్ర పరిణామాలు ఎదుర్కోవలసి వస్తుందన్నారు. ఇప్పటికైనా బలిజల్లో మరొక కులాన్ని కలిపే ఆలోచన మాను కోవాలనిసూచించారు. ఈకార్యక్రమంలోఆంధ్రప్రదేశ్‌రాష్ట్ర కాపునాడు ఉపాధ్య క్షులుఆంజనేయకుమార్,శ్రీకృష్ణదేవరాయవిగ్రహదాతకాల్వపల్లి కృష్ణమూర్తి, ఆర్పిఎఫ్‌మహిళానాయకురాలుశ్యామల,పుంగనూరుబలిజ నాయకులు రాఘవ, నియోజకవర్గ కన్వీనర్ అడ్వకేట్ కిషోర్,జనార్ధన్ రాయల్, బి.సుబ్రహ్మణ్యం, శిల్ప సాగర్ విశ్వనాథ్,మంజునాధ రాయల్,శ్రీనివాసులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ ముత్తు మారమ్మ జాతర

**నందలూరు మేజర్ న్యూస్:** నందలూరు మండలం లోని నాగిరెడ్డి పల్లి మేజర్ పంచాయతీ లో గల నాగిరెడ్డి పల్లి గ్రామం హరిజన వాడ లో గల శ్రీ ముత్తు మారమ్మ జాతర ఘనంగాకమిటీసభ్యులు నిర్వహించారు. మాజీ ఎంపీటీసీ వేలుమాలై అధ్యక్షతన ఈ కార్యక్రమం అత్యంత ఘనంగా జరిగింది. మండలం లోని ప్రజలు ,భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. మహిళలు అమ్మ వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం నుండి వర్షం ను కూడా లెక్కచేయకుండా భక్తులు అమ్మ వారి దర్శనానికి రావడం జరిగింది. కోరిన కోర్కెలు తీర్చే అమ్మవారిగా వెలిసిలితున్న ముత్తు మారమ్మకు అంబలిసమర్పించి పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు,ప్రజలు,భక్తులు పాల్గొన్నారు



# నల్ల గంగమ్మ ఆలయానికి పోటెత్తిన భక్తులు



**సంబేపల్లి మేజర్‌న్యూస్:** మండల కేంద్రానికి సమీపంలో కొలువై ఉన్న దేవర రాయి నల్ల గంగమ్మ ఆలయానికి ఆదివారం భక్తులు పోటెత్తారు ఉదయం ఆలయ అర్చకులు అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి అర్చ నలుఅభిషేకాలు చేశారు మం డల వాసులు కాకుండా ఇతర మండలాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో రావడంతో అమ్మవారి ఆలయ పరిసర ప్రాంతాలు కిటకిటలాడాయి ఆలయానికి వచ్చిన భక్తులకు ఆలయ ఈవో కొండారెడ్డి తీర్థప్రసాదాలను పంచిపెట్టారు.

# డైనమిక్ టిడిపి లీడరకు బర్తడే శుభాకాంక్షలు తెలిపిన పలువురు టిడిపి నాయకులు

**రైల్వే కోడూరు రూరల్ మేజర్‌న్యూస్:** స్థానిక నియోజకవర్గంలో తెలుగు దేశం పార్టీ యువ నాయకులు, రాష్ట్ర సాంస్కృతిక విభాగం అధ్యక్షులు పంతగాని నరసింహ ప్రసాద్ పుట్టినరోజు పురస్కరించుకుని పలువురు టిడిపి నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. అదే విధంగా దళిత సంఘ నాయకులు కులమతాలకు అతీతంగా అందరినీ పిలిపించి బర్తడే జరిపించుకున్నారు. టిడిపి యువ నాయకులు పంతగాని నరసింహ ప్రసాద్ డేరింగ్ డ్యాషింగ్ డైనమిక్ లీడర్ బడుగు బలహీన వర్గాల పేదల పాలిట పెన్నిధి నరసింహ ప్రసాద్‌కు పలువురు టిడిపి నాయకులు, అభిమానులు శాలువాలతో పూలమాలలతోను జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

